క్లుప్తంగా

మైసమ్మ తల్లికి మొక్కులు



వాజేడు: మండల పరిధిలో కాచారంవద్ద గల మైసమ్మ తల్లికి ఆదివారం భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. వరి పంటలు కోతకు వస్తున్న సమయంలో రైతులు మొక్కులు సమర్పించు కోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

చేయూత



టేకుమట్ల: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వ ర్తిస్తున్న కొయ్యడ చంద్రశేఖర్‌గౌడ్ శాంతినగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆదివారం 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. నిరుపేదలకు అండగా ఉంటూ సమాజ సేవ లో తనవంతు సేవ అందజేస్తున్న చంద్రశేఖర్ గౌడ్ సేవలను మండల ప్రజలు కొనియాడు తున్నారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

క్షుద్రపూజల కలకలం

కన్నాయిగూడెం: మండలంలోని చింతగూడెం లో దుర్గం బానక్క ఇంటివద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారు. బియ్యం, మధ్యలో మనిషి రూపంలో ఉన్న బొమ్మ, కోడిగుడ్డు దానికి పసుపు కుంకుమ, జీడిగింజలు ఉన్నట్లు బానక్క తెలిపారు. క్షుద్ర పూజలు చేసిన వారిని గుర్తించి చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతు న్నారు. ఇలాంటివి గ్రామంలో జరుగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జంతు కళేబరాల పూడ్చివేత

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని బోడి చెరువు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు జంతు కళేబరాలను విడిచిపెట్టి వెళ్లారు. ఆదివారం జంతు కళేబరాలను గమనించిన గ్రామస్తులు పంచాయతీ అధికారులకు సమా చారం అందించారు. దీంతో పంచాయతీ కార్య దర్శి ప్రవీణ్ సిబ్బందితో కలిసి సంఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించి అడవి జంతువుల కళేబరాలనే అనుమానంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు జంతు కళేబరాలను పరిశీలించి అడవి జంతువులు కాదని తేల్చారు. దీంతో కళేబరాలను పంచాయతీ సిబ్బంది పూడ్చి పెట్టారు.

ఉచ్చులో పడి దుక్కిటెద్దు మృతి



వాజేడు: వేటగాళ్లు అడవి జంతువుల కోసం అమర్చిన ఉచ్చులో పడి దుక్కిటెద్దు మృతి చెం దిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన తౌత భాస్కర్‌కు చెందిన దుక్కిటెద్దులు శనివారం మేత కోసం ధర్మవరం అటవీ ప్రాంతానికి వెళ్లాయి. శనివారం రాత్రి ఇంటికి రాక పోవడంతో ఆదివారం ఉదయం వెతుకుతుండగా ధర్మ వరం అటవీ ప్రాంతంలో ఎద్దు ఉచ్చుల్లో చిక్కు కుని కనిపించాయి. ఉచ్చులను తొలగించగా అందులో ఒక ఎద్దు మృతి చెంది ఉంది. అడవి జంతువుల కోసం ఉచ్చులను అమర్చిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని తనకు ప్రభు త్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని బాధిత రైతు వేడుకున్నాడు.

పేదల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం



చిట్యాల: ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సాగర్



భూపాలపల్లి రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చిట్యాల: నిరుపేదల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యమని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఆదివారం మండ లంలోని వెంచరామి, చైన్‌పాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రతి వాడ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెం కటరమణారెడ్డికే ఓటు వేయాలని కోరారు. అనం తరం బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యద ర్శి రవీందర్‌రావు, నాయకులు పిట్ట సురేష్‌బాబు, అల్లం రవీందర్, రాజు నాయక్, సర్పంచ్ కచ్చు మల్లేష్, గ్రామస్తులు కాసు కుమార్, బొమ్మ శరత్, తదితరులు పాల్గొన్నారు.

ఆజాంనగర్‌లో..

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గంలోని ఆజాంన గర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరుతూ.. నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిం దుల శ్యాం, నాయకులు వీరయ్య, జయపాల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీశైలం, ప్రశాంత్ పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

మంగపేట: చదువుతోనే ఉజ్వాల భవిష్యత్ ఉంటుం దని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రావుల భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో చదువు ప్రాముఖ్యతపై ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, పాయం వీరనారాయణ పాఠశాలలో పదోతరగతి చదువుతు సక్రమంగా హాజరుకాని విద్యార్థిని, విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ఆయా గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ ప్రధాన కూడళ్లలో అక్షరాస్యత అవశ్యకత, చదువు ప్రాముఖ్యతను వివ రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వం ప్రతి రోజు ఉదయం అల ్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం రాగిజావ అందిస్తుందన్నారు. జీవితంలో ఎదగా లంటే చదువు ప్రాముఖ్యత ఎంతో ఉందని విద్యా ర్థుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సెలవు రోజు అయినప్పటికీ మారుమూల ప్రాంతంలో ఉపాధ్యాయులు వృత్తిపై వారికున్న అంకితభావం తో నిబద్ధతను చాటుకుంటు అవగాహన కల్పిస్తున్న తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా



నర్సింహారెడ్డి

మొగుళ్లపల్లి: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తు న్నట్లు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎలేటి నర్సిం హారెడ్డి ఆదివారం పేర్కొ న్నారు. ఎమ్మెల్యే వైఖరి, పార్టీలో మండల స్థాయిలో లీడర్ల పనితీరు నచ్చక రాజీనామా చేసినట్లు తెలిపారు.

బీజేపీకి తిరుపతి..



తిరుపతి

కాటారం: బీజేపీ జిల్లా కోశా ధికారి దుర్గం తిరుపతి ఆదివారం ఆ పార్టీ సభ్యత్వా నికి, పదవులకు రాజీనామా చేశారు. బీజేపీలో దళితులకు అన్యాయం జరుగుతుందని, దళిత నాయకత్వానికి విలువ లేదని, పార్టీ విధివిధానాలు నచ్చక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తారని అన్నారు.

‘ఆరు గ్యారంటీ’లపై ప్రచారం



ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లి రూరల్: పట్టణంలో 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లిలో హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రచారం చేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కౌన్సిలర్లు ముం జాల రవీందర్‌గౌడ్, చల్ల రేణుక, రజిత శ్రీనివాస్, నగునూరి రజినీకాంత్ గౌడ్, నగవత్ ప్రభాకర్, వార్డు కమిటీ అధ్యక్షుడు నోముల నారాయణ, షేక్ ఇజాజ్, దిలీప్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్య దర్శి మట్టెవాడ సురేష్, ఎడ్ల కిష్టయ్య, సారయ్య, అనుప్, రాజబాబు, పాషా, గుమ్మడి వెంకన్న, బీర్ చంద్ నాయక్, నిర్మల పాల్గొన్నారు.

బడే నాగజ్యోతిని గెలిపించాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

మంగపేట: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు మండలంలోని రమణక్కపేటలో బీఆర్ఎస్ నాయ కులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు బట్ట సందీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 30 మంది బీఆర్ఎస్‌లో చేరగా జిల్లా సీనియర్ నాయ కులు వత్సవాయి శ్రీధర్‌వర్మ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి, బాడిష నాగరమేష్, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, ఎక్స్ వైస్ఎంపీపీ కొమరం రాంమ్మూర్తి, మండల యువజన విభాగం మండల అధ్యక్షుడు గుమ్మల వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, నాయకులు నర హరి, మురళి, కోటేశ్వర్‌రావు, నాగేందర్, వెంకటే శ్వర్లు, నాగేంద్రబాబు, వెంకటకృష్ణ, సాంబయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రభుత్వం పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి

ములుగు: ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజకవర్గ ఎన్నికల బీఆర్ ఎస్ ఇన్‌చార్జ్ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ గార్డెన్‌లో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఈర్ల వెంకన్న ఆధ్వర్యం లో నిర్వహించిన ముదిరాజ్‌ల సమ్మేళన కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో చేసి చూపిం చారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చెరువులు ఎండి పోయి ముదిరాజ్‌లు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. 100 శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అంతకుముందు వెంక టాపురం(ఎం) మండలంలోని తిమ్మాపూర్ గ్రామా నికి చెందిన 30 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. వెంకటాపు రం(ఎం), గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి మండలాల ఇన్‌చార్జ్ సాంబారి సమ్మారావు, ఎం పీపీ బుర్ర రజిత సమ్మయ్య, జెడ్పీటీసీ అధ్యక్షుడు గై రుద్రమాదేవి అశోక్, మేడబోయిన అశోక్, రాజన్న, సారంగపాణీ, గండి కుమార్, నర్ర భద్రయ్య, మెట్టు సురేష్, సాద యాదగిరి, రవీందర్, తదితరు లు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

టేకుమట్ల: మండలంలోని రాఘవాపురం గ్రామ శివారులో ఆదివారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుం డగా ఓ వ్యక్తి వద్ద గుడుంబా లభించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం ఒంటిప్పతండా గ్రామానికి చెందిన భూక్యా సామ్యూల్ అనే వ్యక్తి రాఘవాపూర్ బస్టాండ్ వద్ద పోలీసులకు అనుమాద స్పదంగా కనిపించినట్లు తెలిపారు. దీంతో అతడిని తనిఖీ చేయగా ఐదు లీటర్ల గుడంబా లభించిందని తెలిపారు. వెంటనే గుడుంబాను స్వాధీనం చేసు కుని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది అమరేందర్‌రెడ్డి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కాటారం: బీఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఉపా ధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తోట రాం చంద్రం నియమితులయ్యారు. బీఆర్ఎస్ నియో జకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదివారం నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన పుట్ట మధుతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్, మండల అధ్యక్షుడు తోట జనార్దన్‌కు రాంచంద్రం కృతజ్ఞత లు తెలిపారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి సము చిత స్థానం ఇచ్చి వారిని కపాడుకుంటామని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమ ణారెడ్డి అన్నారు. మండలంలోని పర్లపల్లి గ్రామా నికి చెందిన 30 మంది యువకులు జెడ్పీటీసీ జోరుక సదయ్య ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన వారిని సముచిత స్థానం ఇచ్చి వారిని కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దిండాగాల సత్య నారాయణ, సీనియర్ నాయకులు గోలి కృష్ణారెడ్డి, ఈర్ల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దు



మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

రేగొండ: అసెంబ్లీ ఎన్నికలను శాంతియుత వాతావ రణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాయపల్లి, కనిపర్తి, నాగుర్లపల్లి, రంగయ్యపల్లి గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీ నాయ కులు సహకరించాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసుకోకుండా జాగ్రత్తగా ఉం డాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తు లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు



బ్యాగులు సోదా చేస్తున్న ఎస్సై

వాజేడు: మండల పరిధిలో ఆరుగుంటపల్లి, అరు ణాచలపురం గ్రామాల వద్ద వాజేడు, భద్రాచలం రహదారిపై వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వ ర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఆదివారం వాహన తనిఖీలను నిర్వహించారు. రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని బ్యాగులను సోదాలు చేశారు. ఎన్నికల సమయం కావడంతో ప్రత్యేకంగా నగదు తరలింపులపై దృష్టిని కేంద్రీకరించారు.

సీతక్క ఆరోపణలు అర్థరహితం



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మంగపేట: బీఆర్ఎస్ పార్టీ నాయకులు డబ్బు సం చులతో వస్తున్నారని సీతక్క విమర్శలు చేయడం అర్థ రహితమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. మండ లంలోని బోరునర్సాపురంలో గ్రామ కమిటీ అధ్య క్షుడు రావుల రమణ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలు రెండు దపాలుగా అవకాశం కల్పిస్తే చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సీతక్కను ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలతో మరోసారి నియోజకవర్గ ప్రజలను మోసం చేసేందుకు చూడటం తప్ప అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను సీతక్క చేతుల మీదుగా అం దిస్తు తానే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, మండల నాయ కులు సమ్మయ్య, యర్రంశెట్టి రామకృష్ణ, బుట్టో, మూగల రమేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గుడి వాడ శ్రీహరి యూత్ నాయకులు రాము, సారయ్య, నరేష్, రవినర్సింహారావు, వినోద్ పాల్గొన్నారు.

అడవి బిడ్డల అంగడి



హైవేపై కూరగాయలు, ఉసిరికాయలు విక్రయిస్తున్న గొత్తికోయలు

ప్రకృతి సిద్ధమైన కూరగాయల విక్రయం
- మొగ్గు చూపుతున్న వాహనదారులు
- జీవనోపాధి పొందుతున్న గొత్తికోయలు

ఎస్ఎస్‌తాడ్వాయి: పస్రా–తాడ్వాయి మధ్యలో జాతీయ రహదారిపై అడవి బిడ్డలు కూరగాయలు, ఫలాలను వాహనాదారులకు విక్రయించి జీవనోపా ధి గడుపుతున్నారు. తాడ్వాయి నుంచి పస్రా మధ్య లో జాతీర రహదారికి దగ్గరగా కొండపర్తి, లవ్వాల, మొండ్యాల తోగు గొత్తికోయ గూడెలు ఉన్నాయి. పకృతిసేధ్యంగా ఎలాంటి పురుగు మందులు లేకుండా గుడెంలో సొరకాయలు, బీర, వంకాయ, బుడంకాయలను పండిస్తున్నారు. గూడెంలు జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో రోడ్డు పక్కన పెట్టుకుని వాహనాదారులకు విక్రయిస్తు న్నారు. రసాయనిక ఎరువులు లేకుండా గొత్తికోయ లు కూరగాయలు పండిస్తున్నారని వాహనాల్లో వెళ్లే వారు అగి కూరగాయలను కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. వాహనాదారులు కొనుగోలు చేస్తుండడంతో ఆదివాసీ గొత్తికోయలు ప్రతి కుటుంబం కూరగాయలను పండిస్తున్నారు. హైవే రోడ్డు పక్కన ఆదివాసీ గొత్తికోయలకు కూర గాయాల, ఫలాల విక్రయాలు వారికి కొంత జీవ నోపాధిగా మారింది. అంతేకాకుండా ఉసి రికాయలను కూడా విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఉసిరికాయల కాసే సీజన్ కావడంతో అడవిలోకి వెళ్లి ఉసిరికాయలను సేకరించుకుని వచ్చి అమ్ము కుంటున్నారు. బయట మార్కెట్‌లో కంటే అడవిలో పకృతి సిద్ధంగా లభించే ఉసిరికాయల పచ్చడి పెట్టుకునేందుకు వాహనాదారులు కొనుగోళ్లు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు.

ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్‌దే గెలుపు

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క



వెంకటాపురం(ఎం): పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్ : ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండల పరిధిలోని మల్లంపల్లి, మంచినీళ్లపల్లి, హుమ్మయ్ నగర్ గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది పార్టీలో చేరారు. వారికి కాం గ్రెస్ కండువా కప్పి సీతక్క పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కారు సర్కారు దోచుకున్న కోట్ల రూపాయలతో ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ నాయకులు వస్తున్నా రన్నారు. దొరల పాలనకు ప్రజలు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అదే విధంగా మండల పరిధిలోని జాకారంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండీ లాల్ పాషా ఆధ్వర్యంలో సీతక్క గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ముదాం వేణు, సామల శ్రీను, జానీ, పోతరాజు రమేష్, గంద్రత్ ప్రవీణ్, మంజూల, మౌనిక, గీత, తదితరులు పాల్గొన్నారు.

సీతక్క గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మంగపేట: కాంగ్రెస్‌ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, మండల నాయకులు సమ న్వయంతో పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుచన రవ ళీరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. నీళ్లు నియామ కాల పేరుతో ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానన్న కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, తెలంగాణ రాష్ట్రం వస్తే దళితు న్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఎలక్షన్ ఇన్‌చార్జ్ గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, పీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మం డల పార్టీ సమన్వయ కర్త ఆక రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు

వెంకటాపురంర(ఎం): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తా యని ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీదేవిపేట, రాజేశ్వరావుపల్లి గ్రామాల నుండి బీఆర్ఎస్,బీజేపీ కార్యకర్తలు కాం గ్రెస్ పార్టీలో చేరగా సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మీదేవిపేట నుండి అంతర్గామ్ సుమన్, బీరెల్లి మనోజ్, సమ్మయ్య, అల్లం రాకేష్, రవితేజ, కుమార్, శంకర్, రాజ్‌కుమార్, నితిన్, అరవింద్‌తో పాటు 30 మంది కార్యకర్తలు, రాజేశ్వర్‌రావుపల్లి నుండి తవిటి బాలకృష్ణ, ననుగోజు రాజమౌళి, శ్రీను, గట్టయ్యతో పాటు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినట్లు సీతక్క తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోల్లపెల్లి రాజేందర్, మండలాధ్యక్షుడు చెన్నోజు సూర్యనార యణ, నాయకులు బండి శ్రీనివాస్, బానోతు భాస్కర్, వెంకటేష్, తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

కాటారం: అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రచారాలను జోరుగా కొనసాగిస్తున్నారు. మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు మద్దతుగా మండల బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామ గ్రామన తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వివరిస్తూ పుట్ట మధు తరుపున ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు సైతం జోష్‌గా తమ ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ స్కీం కార్డు లను గడపగడపకు అందజేస్తూ వివరిస్తున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, జోడు శ్రీనివాస్, ముక్తి తిరు పతి, కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, నాయిని శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేశ్‌రెడ్డి, అంగోతు సుగుణ, మహేశ్వరీ పాల్గొన్నారు.